క్లుప్తంగా

మాజీ ఎంపీపీ కుటుంబానికి పలువురు పరామర్శ



పరామర్శలో నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని బెండి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ హనుమంతు రామారావు ఇటీవల మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులు పలువురు నాయకులు శనివారం పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పాలిన శ్రీనివాసరావు, అంబటి అనంద్, ప్రజా సంఘాల నాయకులు బమ్మిడి అనందరావు, నెయ్యిల మోహన్‌రావు ఉన్నారు.

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది

కాశీబుగ్గ: అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జీఆర్పీ అధికారులు అన్నారు. పలాస రైల్వేస్టేషన్ ఆవరణలో జీఆర్పీ హెచ్‌సీ సోమేశ్వరరావు, ఆర్పీఎఫ్ సిబ్బంది సాహూ, లత, చైల్డ్ హెల్ప్‌డెస్క్ సూపర్‌వైజర్ బాలసరస్వతి ప్రయాణికులకు శనివారం అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఇచ్చే తినిబండారాలను తీసుకోవడం, తినడం చేయవద్దని సూచించారు. అనుమానాస్పదంగా, ఒంటరిగా సంచరించే 18 ఏళ్లలోపు పిల్లలు కనిపిస్తే 1098 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

మంచినీటి సమస్య ఉంటే తెలియజేయండి



నీటి సరఫరాను పరిశీలిస్తున్న కమిషనర్ రామారావు

కాశీబుగ్గ: మంచినీటి సమస్య ఉంటే తమకు తెలియజేయాలని పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘం కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. మున్సిపాలిటీ పరిధి 20వ వార్డు సూదికొండ ఏరియా, రెల్లివీధి వద్ద నీటి సమస్యపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ట్యాంకర్లతో మంచినీటిని శనివారం సరఫరాగా కమిషనర్ దగ్గరుండీ పరిశీలించారు. ప్రజలతో మాట్లాడుతూ.. నీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సహకారాలతో బోరు వేస్తామన్నారు. మున్సిపల్ ఏఈలు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సైనికుడు మృతికి సంతాపం



డిల్లేశ్వరరావు (ఫైల్)

టెక్కలి రూరల్: మండలంలోని గూడెం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు గుజ్జు డిల్లేశ్వరరావు (92) శనివారం మృతి చెందారు. ఈయన ఈ గ్రామం నుంచి మొట్టమొదటి సైనికుడు. పలు యుద్ధాల్లో పాల్గొన్న ఈయన టెక్కలిలో సైనిక యూనియన్ ఏర్పాటుకు కృషి చేశారు. డిల్లేశ్వరరావు మృతికి మాజీ సైనికుల యూనియన్ ప్రతినిధులు సంతాపం తెలియజేశారు.

అలరించిన ఉద్దానం కళాకారుల సంగీత ప్రదర్శన



సంగీత విభావరిలో కవిటి ఉద్దానం కళాకారులు

కవిటి: బ్రహ్మపురంలో త్యాగరాజస్వామి భక్తి సమితి, ఆంధ్రభాషాభివర్ధినీ సమాజం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఇందులో కవిటి ఉద్దానానికి చెందిన బీజేఎస్ సంగీతకళా సంస్థ కళాకారులు, బ్రహ్మపురం కళాకారులంతా కలిసి నిర్వహించిన సంగీత కళా గోష్ఠి ప్రేక్షకులను అలరించింది. కవిటికి చెందిన వర్ధమాన కళాకారుడు చలపరాయి చాణక్యచంద్ర సంగీత గాత్రకచేరీ ఆద్యంతం కళాభిమానుల్ని ఆనందసాగరంలో ఓలలాడించింది. కళాకారులను ఈ సందర్భంగా నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో త్యాగరాజభక్తి సమితి అధ్యక్షులు డాక్టర్ ఇ.జయంతిరావు, కేపీ కృష్ణారావు, మారెళ్ల ప్రసాదరావు, బీజేఎస్ కళాసంస్థ ప్రిన్సిపాల్ రెల్ల జోగారావు, ప్రియా నరసింగరావు, చలపరాయి రవి పాల్గొన్నారు.

24 నుంచి దివ్యజీవన మహాసభలు

కాశీబుగ్గ: పలాసలో ఈ నెల 24 నుంచి మూడు రోజులపాటు 49వ దివ్య జీవన మహాసభలు నిర్వహిస్తున్నట్టు కాశీబుగ్గకు చెందిన దివ్య జీవన సంఘం అధ్యక్షులు పైడిశెట్టి అశోక్ కుమార్, గౌరవ అధ్యక్షులు కె.వి.రామకృష్ణ, కార్యదర్శి పెంట సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పలువురు ఆధ్యాత్మిక గురువులు పాల్గొంటారన్నారు.

గ్రాసానికి గడ్డు కాలం!

- ట్రాక్టర్ గడ్డి రూ. 10 వేలు పలుకుతున్న వైనం
- ఆందోళనలో పశుపోషకులు



యంత్రాలతో కోత కోయడంతో పంట పొలాల్లోనే ఎండు గడ్డి



ట్రాక్టర్ ద్వారా వరిగడ్డిని తరలిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: పాడి రైతులు గ్రాసం కొరతను ఎదుర్కొంటున్నారు. ఎండి గడ్డి కొరత తీవ్రంగా ఉండటంతో పశుపోషణకు అవస్థలు పడుతున్నారు. ఈ ఏడు పంటలు బాగా పండాయని, ఎండు గడ్డి సైతం పశు పోషణకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్న రైతుల ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. పంట కోతకు వస్తుందన్న సమయంలో అల్పపీడనంతో ముందస్తు జాగ్రత్తగా ఉద్దానం ప్రాంతంలో 90 శాతం మంది రైతులు వరికోతను యంత్రాలు సహాయంతో పూర్తి చేయడంతోపాటు నూర్పులు కూడా యంత్రాలతోనే చేశారు. వర్షాలు పడిన సమయంలో చాలా ప్రాంతాల్లో వరి చేను పంట పొలాల్లో, కళ్లాల్లో ఉండిపోవడంతో ఎండు గడ్డి వర్షార్పణం కావడంతో వాటిని పశువులు తినేందుకు పనికి రాకుండా పోయాయి. యంత్రాలతో కోత కోయడంతో ఎండు గడ్డి పంట పొలంలోనే ఉండి పోయింది. దీంతో ఉద్దానంలో ఎండు గడ్డి కొరత తీవ్రంగా ఏర్పడింది.

రూ. వేలల్లో పలుకుతున్న ధర

గతంలో పంట కోత, నూర్పులు అయిపోయిన తరువాత అన్నదాతలు పాడి రైతులకు ఉచితంగా ఎండు గడ్డిని ఇచ్చేవారు. దీంతో పశు పోషణకు గ్రాసం ఇబ్బంది ఉండేది కాదు. అయితే నాటి పరిస్థితి ఇప్పుడు లేకుండా పోయింది. ఎండు గడ్డి ధర ఆకాశానికి తాకుతోంది. మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడు ట్రాక్టర్ ట్రక్కుతో ఎండు గడ్డిని అక్షరాల పది వేల రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ట్రాక్టర్ యాజమానులే నేరుగా ఎండు గడ్డిని రూ. పదివేలకు కొనుగోలు చేసి పాడి రైతుల ఇంటికి తెస్తున్నారు. ఇదిలా ఉండగా ఇంటికి వచ్చిన ఎండు గడ్డిని కుప్ప వేయడానికి సంబంధిత పాడి రైతుకు అదనంగా మరో రెండు వేల రూపాయల వరకు ఖర్చవుతోంది.

పశువులు అమ్మకమే దిక్కు..

వేసవి తాపంతో, వర్షాభావంతో పశుగ్రాసం, నీటి కొరతలు తీవ్రంగా వేదిస్తుండటంతో పశువులకు జీవన్మరణ సమస్యగా మారుతోంది. ఈ ఏడు ఈ సమస్య మరింతగా ఉండటంతో తాము పశువులను మేపలేక వాటిని అమ్మకోవడానికి సిద్ధపడుతున్నామని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇబ్బందిని గుర్తించిన గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పశుగ్రాసం ఏర్పాటుకు రైతులను ప్రోత్సాహించేది. దీంతో పశు పోషణకు ఇబ్బంది లేకుండా పోయేది.

ఎండు గడ్డికి ఇబ్బంది తప్పడం లేదు



వర్షానికి భయపడి ఈ ఏడు రైతులు యంత్రాలతో కోతలు కోయడం మూలంగా వరి గడ్డికి తీవ్రంగా కొరత ఏర్పడింది. అంతే కాకుండా ఉన్న ఎండు గడ్డి ఇటీవల కురిసిన వర్షాలకు పంట పొలాల్లోనే తడిసి ముద్దయిపోయింది. వాటిని పశువులు తినే పరిస్థితి లేదు. తప్పని పరిస్థితుల్లో పాడి రైతులు ఎండు గడ్డిని అధిక ధరలకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు.

– సాడి గురుమూర్తి, పాడి రైతు, ఇచ్ఛాపురం మండలం

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షలు



టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థులు



ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షలకు హాజరైన విద్యార్థులు

టెక్కలి: నవోదయ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు టెక్కలి, కోటబొమ్మాళి మండలాల్లో శనివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. టెక్కలి మండలంలో రెండు కేంద్రాల్లో 370 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా.. కోటబొమ్మాళి మండలంలో రెండు కేంద్రాల్లో 455 మంది హాజరయ్యారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పట్టణంలో మూడు కేంద్రాల్లో నవోదయలో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మూడు పరీక్షకేంద్రాలలో 844 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 101 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వోన్నత పాఠశాల కేంద్రంలో 288కి 256 మంది, మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో 196 మందికి 168 మంది, స్వర్ణభారతి హైస్కూల్‌లో 360 మందికి 319 మంది హాజరయ్యారు. పరీక్షలకు క్లస్టర్ లెవల్ అబ్జర్వర్లుగా కబీర్‌దాస్, సురేష్‌బెహర, హేమంత్, సీఎస్‌లుగా ఎన్.విశ్వనాథం, తమ్మయ్య, ఎస్.విశ్వనాథ్ వ్యవహరించారు.

కాశీబుగ్గ: మందస మండల కేంద్రంలోని రెండు కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష జరిగింది. గురుకుల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రాల్లో 501 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 468 మంది హాజరవ్వగా.. 33 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వాహణాధికారులు జె.రవికుమార్, ఎల్.లక్ష్మి, డిపార్టుమెంట్ అధికారులు ఎల్.సాంబమూర్తి, బాబ్జీ, ఎంఈవో లక్ష్మణ పర్యవేక్షించారు.

రోడ్డుపై కూలిన చెట్టు కొమ్మ



రోడ్డుపై విరిగిపడిన మర్రి చెట్టు కొమ్మ

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని అక్కుపల్లి–వజ్రపుకొత్తూరు అర్‌అండ్‌బీ రోడ్డులో బైపల్లి–బాతుపురం వద్ద శనివారం సాయంత్రం భారీ మర్రి చెట్టు కొమ్మ విరిగి రోడ్డుపై కూలింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పెద్ద శబ్దం రావడంతో జీడి తోటల్లో ఉన్న స్థానికులు పరుగున సంఘటన స్థలానికి వచ్చి విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సరఫరాను నిలుపుదల చేశారు. మర్రి చెట్టు కింద అటుగా వచ్చే పాదాచారులు, వాహనాలపై వ్యాపారం చేసేవారు, జీడి రైతులు సేద తీరుతుంటారు. నిత్యం ద్విచక్ర వాహనాలు, ఆటోలు తిరుగుతూనే ఉంటాయి. అయితే చెట్టు కూలిన సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కాగా అర్‌అండ్‌బీ అధికారులు, విద్యుత్ శాఖాధికారులు సమాచారం తెలిసినప్పటికీ గంటల సమయం పట్టినా ఎవరు స్పందించలేదని స్థానికులు అరోపిస్తున్నారు. స్థానికులు స్పందించి చెట్టు కొమ్మను తొలగించారు.

పాఠశాలకు ఇన్వర్టర్ వితరణ



ఇన్వర్టర్‌ను అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

టెక్కలి రూరల్: టెక్కలి మండలం పాతనౌపడ పరిధి తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఇన్వర్టర్‌ను వితరణగా అందజేశారు. పాఠశాలకు చెందిన 2004–05 పదో తరగతి పూర్వపు విద్యార్థులు శనివారం దీన్ని ఉపాధ్యాయులకు అందించారు. పూర్వ విద్యార్థులు పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్, ఐ.గోపి, గోపిలక్ష్మణ, దివ్య, సంతోషి, సంధ్యారాణి ఉన్నారు.

కంప్యూటర్‌పై అవగాహన



కంప్యూటర్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కవిటి: ఇంటర్మీడియెట్ స్థాయి నుంచే కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ భావన సాయిశ్రీ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినులకు వృత్తివిద్యా శిక్షణలో భాగంగా ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ నెల 29వ తేదీ వరకు కంప్యూటర్‌లో శిక్షణ ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ పళ్లాయి లక్ష్మీదేవి ఉన్నారు.

పరిశుభ్రతపై దృష్టిపెట్టండి

- జెడ్పీ సీఈవో శ్రీధర్‌రాజా



కాశీబుగ్గ: మున్సిపాలిటీలో ర్యాలీ చేస్తున్న కమిషనర్ రామారావు, ఆర్డీవో తదితరులు



వజ్రపుకొత్తూరు: దేవునల్తాడలో ఎస్‌డబ్ల్యూపీసీని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో శ్రీధర్‌రాజా



టెక్కలి పాత ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రం చేస్తున్న ఆర్డీవో కృష్ణమూర్తి తదితరులు

వజ్రపుకొత్తూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛతా దివస్ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జెడ్పీ సీఈఓ ఎస్. శ్రీధర్‌రాజా అన్నారు. గోవిందపురం, పెద్దమురహరిపురం, దేవునల్తాడ , పాతటెక్కలి గ్రామాల్లో శనివారం చేపట్టిన స్వచ్ఛతా దివస్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ప్రతీనెల మూడో శనివారం ఈ కార్యకరమాన్ని ఉద్యమంలా చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఎంపీడీఓ ఎస్.రమేష్‌నాయుడు, ఈఓపీఆర్డీ డి.తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శులు త్రినాథరెడ్డి, కె.కామరాజు, సీహెచ్.మధు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

టెక్కలి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి అన్నారు. స్థానిక పాత ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో సీహెచ్.లక్ష్మీబాయి, నాయకులు బి.శేషగిరి, ఎం.రాము, ఎం.సుందరమ్మ, ఎం.దమయంతి, కాళీ బెహరా, ఎం.పురుషోత్తం, హెచ్.రామకృష్ణ పాల్గొన్నారు.

పలాస: బొడ్డపాడు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను స్థానికులు పరిశుభ్రం చేశారు. తెలుగు యువత మండల శాఖ అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే పలాస ఎక్సైజ్ పోలీసు సిబ్బంది కార్యలయం పరిసరాల్లో చెత్తను తొలగించారు.

కవిటి: స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ప్రతీ పౌరుడూ సామాజిక బాధ్యతగా గుర్తించి విస్తృతస్థాయిలో నిర్వహించాలని ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ బి.మురళీమోహన్‌రావు అన్నారు. కవిటి, బొరివంక గ్రామాల్లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛదివస్ కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. కవిటి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు.

ఇచ్ఛాపురం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే అందరి బాధ్యతని మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఐసీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వచ్ఛదివస్ కార్యక్రమంను నిర్వహించారు. శానిటరీ ఇన్‌చార్జి ఉపేంద్ర, ఐసీడీఎస్ సీడీపీవో నాగరాణి, ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురరూరల్: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలని తహసీల్దార్ ఎన్.వెంకటరావు పిలుపునిచ్చారు. 'స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛదివస్' కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం, రూరల్ ఐసీడీఎస్ కార్యాలయం, ఈదుపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఎంపీడీవో కె.రామారావు, సీడీపీవో పి.నాగరాణి, ఏపీఓ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కంచిలి: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.జగదీష్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, ఎన్ఎస్ఎస్ పీవో నరసింహదాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కొల్లూరు పంచాయతీ పరిధి అరవసరియాపల్లి గ్రామంలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాశీబుగ్గ: స్వచఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు పట్టణంలోని పలు ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలాస ఆర్డీవో గ్రంధి వెంకటేష్‌తో కలిసి ర్యాలీ చేశారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అన్ని వార్డు సచివాలయాల కార్యదర్శులు, పురపాలక సంఘం, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. పలాస మండలం రెంటికోట పీహెచ్‌సీలో డాక్టర్ సునీల్, ఏపీఎన్‌వో అధ్యక్షులు బోనెల గోపాల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.

వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారథిలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెలుగు ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యం అవగాహన ర్యాలీ చేపట్టారు. సచివాలయ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల శ్రమదానం



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.మోహనరావు అన్నారు. కళాశాల జాతీయసేవా విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది కళాశాల ఆవరణను శ్రమదానంతో పరిశుభ్రం చేశారు.

–సోంపేట

మత్తుకు చిత్తు కావద్దు



మత్తుకు యువత చిత్తు కావద్దని ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మీసాల చిన్నంనాయుడు అన్నారు. శనివారం డొంకూరులో నిర్వహించిన 'సంకల్పం'కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని, బాల్య వివాహాలను వ్యతిరేకిద్దామని, మహిళల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ ఇ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

–ఇచ్ఛాపురం రూరల్

హాట్ బాక్సులు వితరణ



పలాస మండలం బొడ్డపాడు గ్రామ అగ్ని కుల క్షత్రియ సంఘానికి ఇటీవల కిడ్నీ వ్యాధితో మృతి చెందిన కళాకారుడు గేదెల అప్పారావు జ్ఞాపకార్థం అతని కుటుంబీకులు రూ.20 వేలు విలువైన హాట్‌బాక్సులు వితరణగా అందజేశారు. గ్రామ పెద్దల చేతులు మీదుగా వీటిని శనివారం పంపిణీ చేశారు. సంఘ కార్యకలాపాలను గుర్తు చేసుకున్నారు. సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

–పలాస

అపూర్వ కలయిక



సోంపేట మండలం బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2010–12 విద్యా సంవత్సరాల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై శనివారం కలుసుకున్నారు. దీనికి చదువుకున్న కళాశాల ఆవరణే వేదికైంది. 12 సంవత్సరాల తరువాత కలుసుకున్న వీరంతా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సత్కరించి గౌరవించారు.

–సోంపేట

ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు



కవిటి: ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్ తదితరులు

కవిటి: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు పేదల పెన్నిధిగా వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రభుత్వ విప్ డాక్టర్ బి.అశోక్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కవిటి కేఆర్‌కే రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ కవిటి పట్టణ అధ్యక్షుడు వజ్జ రంగారావు, సీనియర్ నేతలు పొందల కృష్ణారావు, సదానంద్‌రౌళో, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు పాల్గొన్నారు.

కంచిలి: మండల కేంద్రం కంచిలిలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు బంగారు కురయ్య, మాదిన రామారావు, జగదీష్ పట్నాయక్, వాసాల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని అక్కుపల్లి కూడలిలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు సూరాడ మోహన్‌రావు, నాయకులు కర్ని రమణ,గొవింద పాపారావు,బి.శశిభూషణ్ ఉన్నారు.

టెక్కలి: టెక్కలిలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు బి.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన అవసరం



ఎర్రముక్కాంలో మాట్లాడుతున్న సీఐ మంగరాజు

సోంపేట: రహదారి భద్రతపై ప్రతీ పౌరుడు అవగాహన కలిగిఉండాలని సోంపేట సీఐ బి.మంగరాజు అన్నారు. ఎర్రముక్కాం గ్రామంలో రహదారి భద్రతపై ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, అతివేగంగా ప్రయాణం చేయడం ప్రమాదకరమని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.

సోంపేటలో నేత్ర పరీక్షలు

సోంపేట ఎస్సై లవరాజు ఆధ్వర్యంలో ఆరోగ్యవరం కంటి ఆస్పత్రిలో ఆటో డ్రైవర్లకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. నేత్రాల రక్షణపై వైద్యులు డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు



కాశీబుగ్గ బస్టాండ్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

కాశీబుగ్గ: సంక్రాంతి సందర్భంగా ఒడిశా రాష్ట్రం నుంచి అత్యధికంగా రాకపోకలు జరుపుతున్న ప్రయాణికుల లగేజీలను కాశీబుగ్గ పోలీసులు శనివారం తనిఖీ చేశారు. గంజాయి, ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణా జరగకుండా ముందస్తుగా తనిఖీలు చేపట్టినట్టు పోలీసులు చెప్పారు. కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పలాస, కాశీబుగ్గ జంట పట్టణాలలో కాంప్లెక్సు, బస్టాండ్ పరిసరాల్లోని దుకాణాల్లో రెండు బృందాలతో కలిసి తనిఖీలు చేపట్టామన్నారు.

ఐటీడీఏ ఏపీడీ పర్యటన

కాశీబుగ్గ: పరిశుభ్రతపై అందరూ దృష్టిపెట్టాలని ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మందస మండలం చిన్నబనంపురంలో శనివారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు.